క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేసే ప్రాంతాలు

చిలకలూరిపేట: విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా పట్టణంలోని పలు ప్రాంతాలలో గురువారం ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ డీఈఈ ఆర్ అశోక్ కుమార్ తెలిపారు. పట్టణంలోని గుండయ్యతోట, ఆవులదొడ్డి పరిసర ప్రాంతాలలో సంబంధిత వేళల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

9 లోపు మద్యం షాపులకు టెండర్లు

వినుకొండ(నూజెండ్ల): ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 14 మద్యం షాపులకు టెండర్ వేసేందుకు ప్రభుత్వం కొత్త మద్యం పాలసీని ప్రకటించిందని సీఐ శ్రీనివాసరావు తెలిపారు. వినుకొండ పట్టణం, రూరల్, శావల్యాపురం, నూజెండ్ల మండలాల్లోని షాపులకు టెండర్ ప్రక్రియ చేయనున్నట్లు వివరించారు. వినుకొండ మున్సిపాలిటీ, నూజెండ్ల మండల పరిధిలోని షాపులకు రూ.65లక్షలు, శావల్యాపురం, వినుకొండ రూరల్‌కు రూ.55 లక్షలు లైసెన్స్ ఫీజుగా ప్రకటించారు. ఈ నెల 9వ తేదీ లోపు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. 11న డ్రా తీయడంజరుగుతుందన్నారు. వివరాలకు కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

పలువురు పంచాయతీ కార్యదర్శులు బదిలీ

శావల్యాపురం: మండలంలోని పలు గ్రామాల్లో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు బదిలీ అయినట్లు ఎంపీడీవో పేరుమీనా సీతారామయ్య బుధవారం తెలిపారు. వేల్పూరు గ్రామపంచాయతీకార్యదర్శి కొమిటినేని అశోక్‌చౌదరి- నరసరావుపేట రూరల్ అల్లూరివారిపాలెం, గుంటుపాలెం పంచాయతీ కార్యదర్శి- కానుగంటి మహేంద్ర వినుకొండ రూరల్ విఠంరాజుపల్లి, కారుమంచి గ్రామపంచాయతీ కార్యదర్శి చింతా శ్రీనివాసరావు తాడికొండ మండలం ఫణిదం, శానంపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి ముంద్రు మనోహర్ ఈపూరు మండలం అంగలూరు, కనమర్లపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి దారివేముల రవీంద్రబాబు నూజెండ్ల మండలం ఉప్పలపాడు, మతుకుమల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి వివిఎస్ సూరి, వినుకొండ రూరల్ నరగాయపాలెం, శ్రీవల్లి- వయ్యకల్లు గ్రామం నుంచి చినకంచర్ల గ్రామానికి బదిలీ అయారు.

ఏటీయం పనిచేయిస్తాం

శావల్యాపురం: స్థానిక ఎస్‌బీఐ ఏటీయం సెంటరు కొన్ని నెలల నుంచి అలంకారప్రాయంగా మారింది. బ్యాంకు పరిధిలోని ఖాతాదారులు తీవ్రస్థాయిలో అసౌకర్యానికి గురౌతున్నారు. ఈ విషయమై పలువురు పలుమార్లు ఫిర్యాదు చేశారు. అయితే ఆధునిక యంత్రాలు, నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన పరికరాలు మంజూరయ్యాయని పనులు త్వరితగతిన పూర్తి చేసి ఖాతాదారులకు ఏటీయం సెంటరు ఈనెల 10వ తేదీ నాటికి అందుబాటలో వచ్చేలా చర్యలు తీసుకుంటామని బీఎం వలేటి ప్రసాదు వివరించారు.

225 మందికి వైద్యసేవలు

నరసరావుపేట: జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని పురస్కరించుకొని గుంటూరురోడ్డులోని కొండవీడు ఇఎన్‌టీ హాస్పిటల్‌లో బుధవారం ఏర్పాటుచేసిన ఉచిత చెవి, ముక్కు, గొంత మెగా వైద్యశిబిరాన్ని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. గాంధీ చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈసందర్భంగా శిబిర నిర్వాహకులు, రెడ్‌క్రాసు జిల్లా అధ్యక్షులు డాక్టర్ కంజుల జగన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ గత 24ఏళ్ల నుంచి తమ హాస్పిటల్లో ఏడాదికి మూడుసార్లు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. ఉచిత మెగా వైద్య శిబిరానికి హాజరైన 225 మంది రోగులకు వైద్యసేవలు అందజేశామని డాక్టర్ కంజుల శ్రీవర్షిణి చెప్పారు. ఉచితంగా మందులు అందజేశామని, పదిమంది రోగులకు ఉచితంగా సర్జరీలు చేస్తామన్నారు. డాక్టర్లు సుధీర్ చంద్ర, నాగేశ్వరావు, చంద్రబాబు, సీతఓట మస్తాన్‌రెడ్డి, మేనేజ్ మహేష్, ఫార్మాసిస్టు స్వామి సేవలు అందజేశారు.

పదోతరగతి పూర్వ విద్యార్థులు సమావేశం

నరసరావుపేట: గాంధీ జయంతిని పురస్కరించుకొని వినుకొండ రోడ్డులోని పేరల్స్ కల్యాణ మండపలో 1983లో స్థానిక లూథరన్ హైస్కూలులో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమావేశమయ్యారు. దీనికి 41ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థులు 50మందివరకు హాజరయ్యారు. ఈసందర్భంగా మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి చిత్రపటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అందరూ అప్యాయంగా ఒకరినొకరు పలకరించుకున్నారు. ఆనాటి జ్ఞాపకాలు గుర్తుచేసుకొని ప్రస్తుతం తమ కుటుంబాల విశేషాలను ఒకరినొకరు చెప్పుకున్నారు. ప్రతి ఏడాది కార్యక్రమం నిర్వహించుకోవాలని నిర్ణయించుకున్నారు. కార్యక్రమ విజయవంతానికి కృషిచేసిన కుందా వెంకట్‌సురేష్‌ను ఘనంగా సత్కరించారు. షేక్ ఫరీదు, బొందిలి శ్రీనివాస్‌సింగ్, కృష్ణ, జీవి.సురేష్, రాము, రాయల్ బాబు, పబ్బతి గురుస్వామి, ఏడుకొండలు, సంధ్య, రాధిక, అనురాధ, శోభారాణి పాల్గొన్నారు.



ఘనంగా గాంధీజీ జయంతి వేడుకలు

వినుకొండ(నూజెండ్ల): స్వాతంత్య్ర సమరయోధులు, త్యాగమూర్తులు మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా రోటరీ క్లబ్ ఆఫ్ గ్రేటర్ వినుకొండ ఆధ్వర్యంలో స్థానిక నరసరావుపేట రోడ్డులోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. క్లబ్ అధ్యక్షులు గుమ్మ శ్రీకాంత్‌రెడ్డి, బెజవాడ వెంకట నాగేశ్వరరావు, కార్యదర్శి వై.వి.నారాయణ, చిరుమామిళ్ల కోటేశ్వరరావు, గుత్తా గురునాథం, దావులూరి శ్రీనివాసరావు, ఎస్‌కే కరిముల్లా, ఎల్ ఐసీ రామన్, బత్తుల శ్రీను, సాధినేని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

- నరసరావుపేట: స్థానిక బార్ అసోసియేషన్ హాలులో గాంధీ మహాత్ముడు. లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వారి చిత్రపటాలకు అసోసియేషన్ అధ్యక్షులు మేదరమెట్ల నాగేశ్వరరావు, ఉపాధ్యక్షురాలు అమూల్య, మాజీ అధ్యక్షులు కాకుమాను బాల హనుమంతరెడ్డితో పాటు పలువురు న్యాయవాదులు పూలు చల్లి ఘనంగా నివాళులు అర్పించారు. పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.



ఈపూరులో చిత్రపటాలకు నివాళులర్పిస్తున్న నిర్వాహకులు శ్రీనివాసరావు, విద్యార్థులు

- చిలకలూరిపేటటౌన్: జాతిపిత మహాత్మాగాంధీ చూపిన అహింసా మార్గంలో ప్రతిఒక్కరూ పయనించాలని అర్బన్ సీఐ పి రమేష్ చెప్పారు. చిలకలూరిపేట పట్టణ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం గాంధీ 155వ జయంతి వేడుకలను నిర్వహించారు. ముందుగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గాంధీ జీవిత విశేషాలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు చెన్నకేశవులు, రహంతుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.



వినుకొండలో గాంధీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న క్లబ్ సభ్యులు

- ఈపూరు : స్థానిక శాఖా గ్రంథాలయంలో జాతిపిత మహాత్మాగాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ నిర్వాహకులు జి. శ్రీనివాసరావు వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.
- నాదెండ్ల: జాతిపిత మహాత్మాగాంధీ జయంతిని అన్ని గ్రామాల్లో బుధవారం నిర్వహించారు. గణపవరం మహాలక్ష్మమ్మ చెట్టు సెంటర్‌లో ఉన్న మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాములు విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో గణపవరం ఆర్యవైశ్య సంఘం నాయకులు, వాసవీ క్లబ్స్ నాయకులు పాల్గొన్నారు. స్వీట్లు పంపిణీ చేశారు.



యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో మహాత్ముని చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న ఎస్సై బాలకృష్ణ

- యడ్లపాడు: మండల కేంద్రమైన యడ్లపాడు పోలీస్‌స్టేషన్‌లో మహాత్మాగాంధీ జయంతి నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి ఎస్సై వి బాలకృష్ణ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
- చిలకలూరిపేట: గాంధీజీ చూపిన శాంతి మార్గం సర్వదా ఆచరణీయమని పలువురు ప్రజాసంఘాల నాయకులు కొనియాడారు. మహాత్మగాంధీ జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని గడియారస్థంభం సెంటర్‌లో ఉన్న మహాత్ముడి విగ్రహానికి బుధవారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు బి శ్రీనునాయక్, పి శ్రీనివాసరావు, కె హనోక్, బి చిన్నానాయక్, బి రాంబాబు, కె శ్రీనివాసరావు, బి వెంకట్ తదితరులు ఉన్నారు. పట్టణంలోని అర్బన్ పోలీస్‌స్టేషన్‌లో గాంధీ జయంతిని పురస్కరించుకొని అర్బన్ సీఐ పి రమేష్, మహాత్ముడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.
- శావల్యాపురం: స్వాతంత్ర్య సమరయోధుడు జాతిపిత మహాత్మాగాంధీజీ చూపిన బాటను అనుసరిస్తూ దేశాన్ని ముందుకు తీసుకొని వెళ్ళడమే మన కర్తవ్యమని శావల్యాపురం మాజీ సర్పంచ్ జుజ్జూరి ఐ రామమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రం శావల్యాపురం గ్రంథాలయ వీధిలో జాతిపిత మహాత్మాగాంధీజీ 155వ జయంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాలల వేసి ఘన నివాళి అర్పించారు. కార్యక్రమంలో పద్మనాభుని హనుమంతరావు, రెడ్డి కృష్ణ, గట్టుపల్లి సత్యనారాయణ, కొంగల వాసు, చెవల హరిబాబు, వేముల కోటినారాయణ, శ్రీనివాస సింగ్, ఉపాధ్యాయులు గురుబాబు, వసంతరావు విద్యార్థులు గ్రామస్తులు పాల్గొన్నారు.
- నరసరావుపేట ఈస్ట్: మహాత్మాగాంధీ జయంతి వేడుకలను బుధవారం పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ భవన్‌లో గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహుదూర్‌శాస్త్రి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా సంఘ సేవకులు ఖాసిం మాస్టర్‌ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు మానం సుబ్బారావు, కార్యదర్శి సి.సి.ఆదెయ్య, జాయింట్ సెక్రటరీ పచ్చల నాగభూషణం, పూజల హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు. అలాగే ప్రకాష్‌నగర్‌లోని శ్రీతిలక్ మున్సిపల్ పాఠశాలలో శ్రీనాథ సాహితీ పరిషత్ ఆధ్వర్యంలో గాంధీ చిత్రపటానికి నివాళులు అర్పించారు.



గణపవరంలో మహాత్మాగాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న నాయకులు



చిలకలూరిపేటలో మహాత్మాగాంధీ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న అర్బన్ సీఐ పి.రమేష్



నరసరావుపేట పెన్షనర్స్ ఆధ్వర్యంలో ఖాసిం మాస్టర్‌ను సత్కరిస్తున్న దృశ్యం



నరసరావుపేట తిలక్ పాఠశాలలో గాంధీ జయంతి వేడుకల దృశ్యం



గాంధీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ

నరసరావుపేట: రాష్ట్రంలో తమ కూటమి ప్రభుత్వం గాంధీజి కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని సాకారం చేస్తుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. గాంధీ జయంతిని పురస్కరించుకొని బుధవారం నియోజకవర్గంలో పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. తొలుత పార్టీ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలు చల్లి నివాళులు అర్పించారు. అనంతరం పట్టణ పరిధిలోని మహాత్ముని విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మునిసిపాల్ కమీషనర్ జస్వంతరావు, టీడీపీ నాయకులు గోనుగుంట్ల కోటేశ్వరరావు, నల్లపాటి రామచంద్ర ప్రసాద్, బీజేపీ నాయకుడు రంగిశెట్టి రామకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీపాత్ర చిరస్మరణీయం

మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి



గాంధీ కాంస్య విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి

నరసరావుపేట: దేశానికి స్వాతంత్ర్యం తీసుకురావటంలో మహాత్మా గాంధీజీ పోషించిన పాత్ర మనదేశం ఉన్నంతకాలం చిరస్మరణీయంగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

బుధవారం గాంధీ 155వ జయంతి సందర్భంగా స్థానిక మున్సిపల్ ఆఫీస్ వద్ద ఉన్న మహాత్ముని కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఆర్యవైశ్య ప్రముఖులు మద్ది రాంబ్రహ్మం, బత్తుల విష్ణు, రొంపిచర్ల మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ పచ్చవ రవి, మాజీ ఎస్సీ ఎస్టీ కార్పొరేషన్ డైరెక్టర్లు కందుల ఎజ్రా, పాలపర్తి వెంకటేశ్వరరావు, వైఎస్ ఆర్‌సీపీ నాయకులు జి.గాబ్రియల్, మొగిలి ఆంజనేయులు, షేక్ కరీముల్లా, సానికొమ్ము సుబ్బారెడి ,బీరం భాస్కర్ రెడ్డి, జాగర్లమూడి వసంత రావు, బూదాల కళ్యాణ్, పడాల హనుమరెడ్డి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రొంపిచర్లలో...



రొంపిచర్లలో నివాళి అర్పిస్తున్న గ్రామస్తులు

రొంపిచర్ల : మండలంలో జాతిపిత మహాత్మాగాంధీ 155వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బొడ్రాయి సెంటర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, బీసీ కాలనీలో గల మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు నిర్వహించారు. స్థానిక బొడ్రాయి సెంటర్లో జరిగిన మహాత్ముని జయంతి వేడుకలలో పాల్గొన్న నరసరావుపేట మాజీ శాసన సభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచ్ టి.జయమ్మ, మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదే విధంగా మండలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, గ్రామ సచివాలయాలలో మహాత్మాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మన్ పచ్చవ రవీంద్రబాబు, మాజీ సర్పంచ్ పడాల చక్రారెడ్డి, ఆర్యవైశ్య సంఘం మండల నాయకులు పసుమర్తి ఆదినారాయణ, పాదర్తి రామకోటేశ్వరరావు, పాదర్తి వేణుగోపాల్, కోట వెంకటనారాయణ, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ ఉపాధ్యక్షుడు సరికొండ తిమ్మరాజు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



గాంధీజీ విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఈపూరు గ్రామస్తులు



చిలకలూరిపేటలో గాంధీజీ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ప్రజా సంఘాల నాయకులు



శావల్యాపురం ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు అందజేస్తున్న రాజారమేష్



లింగంగుంట్లలో గాంధీజీ చిత్రపటం వద్ద నివాళి అర్పిస్తున్న ఎంపీడీవో కృష్ణకుమారి



బొప్పూడిలో నివాళులు అర్పిస్తున్న ఉపాధ్యాయులు

నేటి నుంచి దేవీ శరన్నవరాత్రులు



వాసవీ కన్యకా పరమేశ్వరీ అమ్మవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన స్వాగత ద్వారం



సాతులూరు వేణుగోపాలస్వామి ఆలయం వద్ద విద్యుత్ దీపాలంకరణ

నరసరావుపేట ఈస్ట్: శ్రీ దేవి శరన్నవరాత్రుల ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. పట్టణంలో అమ్మవారి ఆలయాలు ఉత్సవాలకు ముస్తాబయ్యాయి. ఆలయాల్లో అమ్మవారు పది రోజుల పాటు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమిచ్చి అనుగ్రహించనున్నారు. ఈనెల 3వతేదీ గురువారం నుంచి 12వతేదీ శనివారం వరకు దసర ఉత్సవాలు వైభవంగా నిర్వహించేందుకు భక్తులు ఆలయాలను సిద్ధం చేశారు. అమ్మవారు బాల, కౌమారి, వైష్ణవి, మాహేశ్వరి, మహాకాళి, మహాలక్ష్మీ, మహాసరస్వతి, దుర్గాదేవి, మహిషాసురమర్దిని, శ్రీరాజరాజేశ్వరి అమ్మవార్ల అలంకరణలతో దర్శనమిస్తారు. పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరీ అమ్మవారి ఆలయం, శ్రీశృంగేరీ శంకరమఠంలోని శ్రీశారదాంబ అమ్మవారు, పాతూరులోని శ్రీభీమలింగేశ్వరస్వామి ఆలయం, శ్రీచౌడేశ్వరీ ఆలయం, శ్రీవిజయ చాముండేశ్వరీ అమ్మవారి ఆలయం, బరంపేటలోని వాయు మల్లేశ్వరస్వామి ఆలయం, బాలయ్యనగర్‌లోని శ్రీకళ్యాణ సుందరేశ్వరస్వామి ఆలయాల్లోని అమ్మవారు వివిధ రూపాల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.

దేవీ శరన్నవరాత్రులకు ముస్తాబైన ఆలయాలు

నాదెండ్ల: దసరాను పురస్కరించుకుని గురువారం నుండి దేవీ శరన్నవరాత్రుల మహోత్సవాలు ప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో అమ్మవారి ఆలయాలు ముస్తాబయ్యాయి. 9 రోజుల పాటూ అమ్మవారిని వివిధ రూపాల్లో అలంకరించి నవరాత్రులు నిర్వహించనున్నారు. గణపవరంలో నూతనంగా నిర్మించిన కోదండరామాలయంలో వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశారు. శాంతినగర్‌లోని కోదండరామాలయం, సాతులూరు గంగాపార్వతీ సమేత సోమేశ్వరాలయం, తూర్పు బజారులోని ఆర్యవైశ్య వీధిలో రుక్మిణి సత్యభామ సమేత సంతాన వేణుగోపాలస్వామి ఆలయం, కాటి అంకమ్మ, తేనె అంకమ్మ ఆలయం, విఘ్నేశ్వరాలయం,నాదెండ్లలోని శివాలయం, కన్యకాపరమేశ్వరి ఆలయంలో ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి.

ఘనంగా ఖైదీల సంక్షేమ దినోత్సవం

వినుకొండ(నూజెండ్ల): పట్టణంలోని సబ్ జైల్‌లో ఖైదీల సంక్షేమ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ ఖైదీలు సత్ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు. అనంతరం ఖైదీలకు పండ్లు పంపిణీ కార్యక్రమం చేసి వారికి అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



జాతిపితకు మహిళల వినతి



నరసరావుపేట: మహిళ అర్ధ రాత్రి ఒంటరిగా తిరగగలిగిన ప్పుడే నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లన్నారని, కానీ 77 ఏళ్ల స్వాతంత్ర్య భారత దేశంలో మహిళలకు నేడు పట్టపగలు కూడా రక్షణ లేకుండా పోయిందని గ్రామిక మహిళా సమన్వయ కమిటి జిల్లా కన్వీనర్ డి.శివకుమారి ఆవేదన వ్యక్తంచేశారు. మహాత్ముని జయంతిని పురస్కరించుకొని బుధవారం మున్సిపల్ కార్యాలయం ఎదుట మద్యపాన నిషేధం అమలు చేయాలంటూ జాతిపిత విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ ఇటీవల అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం మద్యం అమ్మకాలకు సంబంధించి నూతన విధానం అమలు చేస్తున్నారని, తక్కువ ధరకు నాణ్యమైన మద్యం సరఫరా చేస్తామని చెప్పడం సరికాదన్నారు. మద్యపాన నిషేధం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతుందని అన్నారు.

గాంధీ గుడి ప్రారంభం

నరసరావుపేట: మహాత్మాగాంధీ చారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు మోరా బూపాల్‌రెడ్డి, శ్రీపాల్‌రెడ్డి సోదరులు స్థానిక ప్రకాష్‌నగర్‌లోని లైట్‌హౌస్ ముందు నిర్మించిన గాంధీ గుడిని బుధవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు రిబ్బన్‌కట్‌చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహాత్ముని ఆశయాలు నేటి యువతరం మర్చిపోతోందన్నారు. వారికి గాంధీ అంటే రాహూల్ గాంధీ, సోనియాగాంధీ మాత్రమే గుర్తుకు వస్తారన్నారు. రిటైర్డు ఐఆర్ఎస్ అధికారి భూపాల్‌రెడ్డి సోదరులు మహాత్ముని జీవితాన్ని స్పూర్తిగా తీసుకొని గాంధీకి ఒక దేవాలయం నిర్మించినందుకు అభినందించారు.

ప్రతి ఒక్కరూ సత్యం, అహింస మార్గాలతో పాటు మద్యపాన నిషేధం, మాంసం ముట్టకుండా ఉండటం, సర్వమత సమానత్వంతో అందరూ కలిసి గ్రామ స్వరాజ్యం సాధించాలని, దేశంతో పాటు మనరాష్ట్రం కూడా అభివృద్ధి చెందేందుకు కృషిచేయాలని పిలుపు ఇచ్చారు. సర్వమతప్రార్ధనలు అనంతరం పేదలకు వస్త్రదానం చేశారు. నరసరావుపేట కలావేదిక వ్యవస్థాపక అధ్యక్షులు పొన్నపాటి ఈశ్వరరెడ్డి, ముదిరాజు కార్పొరేషన్ మాజీ డైరక్టర్ ఐయం.స్వామి, ప్రముఖ హృద్రోగులు డాక్టర్ కారసాని శ్రీనివాసరెడ్డి, భూమిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఏఏ.మధుకుమార్, కేవీ ఆంజనేయులు, స్వర్ణ చినరామిరెడ్డి, ఎంఎస్ఆర్‌కే ప్రసాదు, డీఎల్‌పీ పెద్దిరెడ్డి, కాసు జోగిరెడ్డి, ఎస్.నరసారెడ్డి, ఎస్.కోటిరెడి పాల్గొన్నారు.



గాంధీ గుడి ప్రారంభించి మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ